కార్యకర్తలను కాపాడుకుంటా..

ఎమ్మెల్యే కడియం శ్రీహరి

చిన్న ఐలయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

లింగాలఘనపురం, ఫిబ్రవరి 5 : కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని వనపర్తిలో నక్క యాదయ్య, నవాబుపేటలో మైదం చిన్న ఐలయ్య, లింగాలఘనపురంలో ఏదునూరి ఉజిత్, పడిగం శోభ, బెజ్జం ఎల్లయ్య ఇటీవల మృతిచెందగా ఆయా కుటుంబాలను సోమవారం ఆయన పరామర్శిం చారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివా ళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌కు కార్యకర్తలే పునాదులు అన్నారు. స్టేషన్‌ఘ న్‌పూర్ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ముందుంచేలా కృషి చేస్తానన్నారు. ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించేలా దృష్టిసా రిస్తానన్నారు. ఈ కార్యక్రమాల్లో జడ్పీటీసీ గుడి వంశీధ ర్‌రెడ్డి, ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి, మాజీ జడ్పీ టీసీ గోసంగి కిష్టయ్య, మాజీ సర్పంచ్‌లు ఉంగరాల శ్రీధర్, బూడిద జయరాజేశ్వర్‌గౌడ్, నాయకులు బొల్లం పెల్లి నాగేందర్, గవ్వల మల్లేశం, కూకట్ల మల్లయ్య, మార్పు శ్రీనివాస్‌రెడ్డి, అంతగల్ల రాంచందర్, కటం కుమార్, మల్ల శ్రీశైలం, ఎడ్ల రాజు, కేమిడి యాదగిరి, ఏదునూరి వీరన్న, కేమిడి కవితావెంకటేశ్, దుంబాల భాస్కర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, కేమిడి భిక్షపతి, గోలి రాజిరెడ్డి, కొత్తకొండ గంగాధర్ పాల్గొన్నారు.

యాదగిరి మృతి బీఆర్‌ఎస్‌కు తీరని లోటు

రఘునాథపల్లి : మాజీ సర్పంచ్, బీఆర్‌ఎస్ నాయ కుడు దూడ యాదగిరి మృతి పార్టీకి తీరని లోటు అని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని ఖిలాషాపురానికి చెందిన యాదగిరి అనారోగ్యంతో సోమవారం మృతిచెందాడు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కడియం మృతదేహాన్ని సందర్శించి నివాళుల ర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించిన అనం తరం మాట్లాడారు. తెలంగాణ సాధన పోరాటంలో యాదగిరి కీలకంగా పనిచేశారని కొనియాడారు. రైతు బంధు సమితి జిల్లా సభ్యుడు మారుజోడు రాంబాబు, మాజీ ఎంపీపీ ఎర్రోళ్ల కుమార్‌గౌడ్, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు కావటి రాజయ్య, జిట్టె వీరస్వామి, కొడిదేటి శంకర్, నక్క నారాయణ, నక్క సుదర్శన్ పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి : కలెక్టర్

జనగామ, ఫిబ్రవరి 5 (నమస్తే తెలంగాణ) : పర్యావరణాన్ని పరిరక్షించేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కలెక్టర్ శివలింగయ్య కోరారు. మేడారంలో ఈ నెల 21 నుంచి జరిగే సమ్మక్క, సారలమ్మ మహాజాతర పోస్టర్‌ను సోమవారం ఆయన ఆవిష్కరించారు. పర్యావరణాన్ని పరిరక్షించాలనే సందేశాన్ని ప్రజలకు అందించాలని కలెక్టర్ సూచించారు. దీనిపై జిల్లాలోని ప్రతి పాఠశాలలో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పింకేశ్‌కుమార్, రోహిత్ సింగ్, డీఈవో రాము, ఎన్జీసీ సమన్వయకర్త గౌసియా బేగం పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ శివలింగయ్య, డీఈవో రాము

7న జనగామలో బీఆర్‌ఎస్ విస్తృత సమావేశం

బచ్చన్నపేట, ఫిబ్రవరి 5 : బీఆర్‌ఎస్ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ విస్తృత సమావేశం ఈ నెల 7న జనగామ మండలం పసరమడ్లలోని ఉషోదయ ఫంక్షన్‌హాలులో నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జనగామ నియోజకవర్గంలోని మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పీఏసీఎస్ డైరెక్టర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, గ్రామ శాఖల అధ్యక్ష, కార్యదర్శులు, యూత్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల బాధ్యులు, ముఖ్య నేతలు హాజరు కావాలని కోరారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.

జీపీ పాలకవర్గ సభ్యులను సన్మానిస్తున్న అధికారులు

రాజవరం జీపీ పాలకవర్గానికి సన్మానం

చిల్పూరు, ఫిబ్రవరి 5 : మండలంలోని రాజవరం గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యుల పదవీకాలం ముగియడంతో వారికి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఎంపీటీసీ మారెపల్లి లలితాదేవి శ్యామ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం నిర్వహించిన సమావే శంలో పలువురు మాట్లాడారు. మాజీ సర్పంచ్ మారెపల్లి తిరుమలా కృష్ణమోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలు, ప్రజాప్రతినిధుల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసినట్లు తెలిపారు. స్థానిక జడ్పీటీసీ, జిల్లా పరిషత్ చైర్మన్ చేసి గుండెపోటుతో మృతిచెందిన పాగాల సంపత్‌రెడ్డి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎమ్మెల్సీ పోచారం శ్రీనివాస్‌రెడ్డి కృత జ్ఞతలు తెలిపారు. అనంతరం వంగాలపల్లి మాజీ సర్పంచ్ అరూరి ప్రణీతా ప్రదీప్‌కు మార్, మాజీ ఉప సర్పంచ్ రవి, వార్డు సభ్యులను స్పెషల్ ఆఫీసర్, ఎంపీవో మాధు సూదనాచారి సన్మానించా. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు మారెపల్లి శ్యామ్ కుమార్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బత్తుల సూర్యనారాయణ, నాయకులు కృష్ణారెడ్డి, మల్లయ్య, రమేశ్, ప్రశాంత్, రాజేశ్, కరుణాకర్, వెంకటస్వామి, మహిపాల్, మల్లయ్య, మాజీ సర్పంచ్ భూక్యా సుధాకర్, చిట్యాల దయాకర్, ఆరూరి రవిచందర్ పాల్గొన్నారు.

తాటికొండలో ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి 5 : మండలంలోని తాటికొండ ప్రభుత్వ ఉన్నత పాఠశా లలో 15 ఏళ్ల క్రితం పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు సోమవారం కలుసు కున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరిం చుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయుల పాదాలకు నమస్కరించి ఘనంగా సత్కరించారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఇన్నాళ్లకు చిన్ననాటి స్నేహితులను కలు సుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు రాజేందర్, ఉపాధ్యాయులు ఇంద్రసేనారెడ్డి, మహేందర్ రెడ్డి, రాంచందర్, అక్కినపల్లి అంజయ్య, పూర్వ విద్యార్థులు సట్ల భరత్, అక్కనపల్లి సందీప్, మోహన్, రంజిత్, అనిల్, హారిక, శ్రావణి, కల్యాణి, స్రవంతి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, DARAM PURNA CHANDRA RAO, S/o. Ramanaiah, R/o. 1-110/1, Opp. High School, Parvathagiri, Warangal Dist., TS. Changed My Name as DARAM POORNA CHANDAR, S/o. Daram Ramanaiah. NT-311524

★I, MYSARUP LIVING WATER, S/o. Edward, R/o. 1-6-53/2, Gummunur, Mahabubabad, District TS. Changed My Name as MAYASARAPU LIVING WATER, S/o. Mayasarapu Edward. NT-311524

★I, GAREPELLI KALPANA, W/o. Venkateshwarlu, R/o. 5-2-55/4, Venkateshwara Bazar, Mahabubabad District, TS. Changed My Name as GARREPALLI KALPANA, W/o. Garrepalli Venkateshwarlu. NT-311524

★I, GAREPELLI VENKATESHWARLU, S/o. Venkaiah, R/o. 5-2-55/4, Venkateshwara Bazar, Mahabubabad District, TS. Changed My Name as GARREPALLI VENKATESHWARLU, S/o. Garrepalli Venkaiah. NT-311524

WANTED

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073. NT-319429

WANTED HOSPITAL STAFF

★GNM నర్సులు, Lab Technicians అనుభవం గలవారు మరియు ఆయమ్మలు కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, ములుగు 'X' రోడ్, వరంగల్. 12 to 2pm NTW-0344

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618 9182777213

WARANAGAL 9182777556 9182777557 9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559

MULUGU - 9182777135

MAHABUBABAD - 9182777554

JANGAON - 9182777565

పట్టభద్రుల ఓటరు నమోదుకు నేడు ఆఖరు

జఫర్‌గఢ్, ఫిబ్రవరి 5 : వరంగల్, నల్లగొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి త్వరలో ఎన్నికల షెడ్యూల్ విడుదల కానున్నందున పట్టభద్రుల ఓటరు నమోదుకు ఈనెల 6వ తేదీ చివరి రోజు అని తహసీల్దార్ ఆంజనేయులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2020 నవంబర్ 30 నాటికి డిగ్రీ పూర్తి చేసిన వారు ఓటరు నమోదుకు ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేయాలని కోరారు. గతంలో ఓటరుగా నమోదు చేసుకున్న వారు సైతం మళ్లీ దరఖాస్తు చేయాలని సూచించారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థి

కగన్‌కు సర్టిఫికెట్ అందిస్తున్న ప్రిన్సిపాల్ శ్రీకాంత్

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 5 : జిల్లా కేంద్రంలో నిర్వహించిన సోషల్ స్టడీస్ టాలెంట్ టెస్ట్‌లో తమ పాఠశాల విద్యార్థి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు మోడల్ స్కూల్ ప్రిన్సి పాల్ కొమ్ము శ్రీకాంత్ తెలిపారు. సోమవారం ఆయన ఒక ప్రకటన చేశారు. మండల స్థాయిలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జనగామ లో జిల్లా స్థాయి పోటీలు జరిగాయన్నారు. 9వ తర గతి చదువుతున్న ఎస్ కగన్ పోటీల్లో పాల్గొని ద్వితీయ స్థానంలో నిలిచా రని వెల్లడించారు. కగన్‌తోపాటు గైడ్ టీచర్ వీ లలితను ప్రిన్సిపాల్ అభినం దించారు. ఉపాధ్యాయులు సజిత, సరిత, విజేందర్, రమేశ్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం

ఆర్థికసాయం అందిస్తున్న ఉమేశ్

దేవరుప్పుల/చిల్పూరు, ఫిబ్రవరి 5: మండల కేంద్రం శివారు కొత్తవాడకు చెందిన తోటకూరి యాదయ్య కుమారుడు ఉపేందర్ మృతిచెందాడు. ఈమేరకు మృతుడి స్నేహితుడు చిలుకూరి ఉమేశ్ సోమవారం కుటుంబ సభ్యులకు రూ.3వేలు ఆర్థికసాయం అందించారు. లొడంగి రాజు, తోటకూరి వెంకన్న, తోటకూరి మహేశ్, రమేశ్, కారుపోతుల సోమేశ్ పాల్గొన్నారు. చిల్పూరు మండలం లింగంపల్లికి చెందిన రాచకొండ ఉపేంద్ర(75) అనా రోగ్యంతో సోమవారం మృతి చెందారు. ఈ నేపథ్యంలో మృతురాలి కుటుంబాన్ని మాజీ సర్పంచ్ ఎద్దునూరి రవీందర్ పరామర్శించి రూ.2 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు రచ్చ రవీందర్, నాయకులు కొయ్యడ సత్తయ్య, బాపన్న, వీ చారి, ఎస్ రవీంద్రచారి, మట్ట రమేశ్, అకోజు వెంకటేశ్, ఎల్లగౌడ్, ఆర్ పుల్లన్న, ఆర్ వెంకటయ్య పాల్గొన్నారు.

'చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలి'

పాలకుర్తి/దేవరుప్పుల, ఫిబ్రవరి 5: జనాభాలో సగానికి పైగా ఉన్న వెనుకబ డిన తరగతుల కోసం చట్టసభల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని ఆల్ ఇండియా ఓబీసీ జేఏసీ చైర్మన్ సాయిని నరేందర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలం గాణ సాయుధ పోరాట వీరులు చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ఉద్య మాన్ని ఉధృతం చేస్తామన్నారు. చట్టసభల్లో బీసీల వాటా సాధన కోసం తలపెట్టిన మహా పాదయాత్ర సోమవారం పాలకుర్తి, దేవరుప్పుల మండలం కడవెండిలో కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన బీసీ లకు చట్టసభల్లో వాటా ఇవ్వాలని, ఇందుకోసం రాజ్యాంగ సవరణ చేయాలని కోరారు. ఆల్ ఇండియా ఓబీసీ జాక్ వైస్ చైర్మన్లు వెలుగు వనిత, పటేల్ వనజ, హిందూ బీసీ మహాసభ అధ్యక్షుడు బత్తుల సిద్ధేశ్వర్లు, బహుజన కులాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుమ్మడిరాజుల సాంబయ్య, భూమ రంగయ్య, బొమ్మగాని భాస్కర్, నాయకులు చాపర్తి కుమార్‌గాడ్గే, ఏటిగడ్డ రామనర్సయ్య, ఏటిగడ్డ అరుణ, సూరారపు రమారెడ్డి, బత్తు రామనర్సయ్య, కొంగరి నరహరి, దుబ్బకోటి ఆంజనేయులు, విజయకుమార్, సతీశ్‌కుమార్, పరికిపండ్ల అశోక్, పైండ్ల వెంకట రమణ, కామునిపెల్లి నరసింహాచారి, స్థానిక నాయకులు సుడిగెల హనుమంతు, కాశబోయిన మల్లేశ్, తాటిపల్లి మహేశ్, అస్నాల మల్లాజీ పాల్గొన్నారు.

పాలకుర్తిలోని ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

నేటి నుంచి 'గృహజ్యోతి' సర్వే

దేవరుప్పుల, ఫిబ్రవరి 5: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గృహజ్యోతి పథకానికి మంగళవారం నుంచి సర్వే నిర్వహిస్తున్నట్లు ఏఈ సుధాకర్ సోమవారం ఓ ప్రక టన తెలిపారు. గృహ విద్యుత్ వినియోగదారుల ఇళ్లకు మీటరు రీడర్లు వస్తారని, వారికి సర్వీస్ నంబర్, రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు నంబర్ తెలియజేయాలన్నారు.

'ప్రభుత్వ భూములను పరిరక్షించాలి'

వినతిపత్రం ఇస్తున్న నాయకులు

పాలకుర్తి, ఫిబ్రవరి 5: ప్రభుత్వ భూములను పరిరక్షించాలని అసైన్డ్ భూముల సంరక్షణ సమితి నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సమితి నాయకులు సోమవారం స్థానిక తహసీల్దార్ వెంకటేశంకు వినతిపత్రం అందజేశారు. జలగం నాగభూషణం, ఎడవెల్లి సోము మాట్లాడుతూ గ్రామాల్లో కొందరు భూఆక్రమణదా రులు అమాయక రైతులను మభ్యపెట్టి కబ్జాలకు పాల్పడుతున్నారని తెలిపారు.

గుప్తనిధుల కోసం తవ్వకాలు?

జనగామ రూరల్, ఫిబ్రవరి 5: మండలంలోని పెద్దపహాడ్‌లో గుర్తుతెలియని వ్యక్తులు గుప్తనిధుల కోసం రైతుల భూముల్లో తవ్వకాలు జరిపారు. స్థానికులు తెలి పిన వివరాల ప్రకారం.. ఆదివారం రాత్రి కొందరు గ్రామ వ్యవసాయ భూముల్లో లైట్లు వేసుకుని పసుపుకుంకుం, నిమ్మకాయలతో పూజలు చేశారు. గొర్రెను బలిచ్చి ఓ గొయ్యిలో వేశారు. పరిశీలించిన గ్రామస్తులు ఈ విషయాన్ని పోలీసులకు తెలి యజేశారు. ఇంతలోనే గుర్తుతెలియని వ్యక్తులు రెండు బైక్‌లు అక్కడే వదిలి పరార్ అయ్యారు. గుప్తనిధుల కోసమే గొర్రెను బలిచ్చి పూజలు చేశారని పలువురు తెలి పారు. పోలీసులు బైక్‌లను స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

లైంగిక దాడి కేసులో నిందితుడి అరెస్ట్?

బచ్చన్నపేట, ఫిబ్రవరి 5 : బాలికపై లైంగికదాడి కేసులో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసినట్లు తెలిసింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని సాల్వాపూర్‌లో ఆదివారం సాయంత్రం ఇదే గ్రామానికి చెందిన ఓ యువకుడు బాలికపై లైంగికదాడికి పాల్పడ్డాడని తెలి సింది. బాధితురాలి కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసినట్లు సమాచారం.

ప్రథమ స్థానంలో నిలిచిన జనగామ జట్టు

జనగామ జట్టుకు రగ్బీ చాంపియన్ షిప్

పాలకుర్తి, ఫిబ్రవరి 5: రెండు రోజుల క్రితం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి రగ్బీ చాంపియన్ షిప్ పోటీల్లో జన గామ జట్టు ప్రథమ స్థానంలో నిలిచినట్లు రగ్బీ అసోసియేషన్ జిల్లా అధ్య క్షుడు దొంతమల్ల గణేశ్ సోమవారం తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు వివిధ జిల్లాల నుంచి 30బాలురు, 29బాలికల జట్లు హాజరైనట్లు పేర్కొ న్నారు. వీరిలో జనగామ జిల్లా బాలుర జట్టు ప్రథమ స్థానం దక్కించు కుందన్నారు. విజేతలను అసోసియేషన్ బాధ్యులు కారుపోతుల అరుణ్, నోముల శ్రీకాంత్, మొలుగూరి అశోక్, బాలబోయిన నరేశ్, జోడు సంతోష్, బాలబోయిన సందీప్ అభినందించారు.

రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరికి తీవ్రగాయాలు

లింగాలఘనపురం, ఫిబ్రవరి 5 : వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో మండలం లోని కొత్తపెల్లికి చెందిన ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం.. కొత్తపెల్లికి చెందిన మరాటి నర్సయ్య(60) జనగామ చౌరస్తాలో సోమవారం నడుచుకుంటూ వెళ్తుండగా లారీ వెనుకవైపు నుంచి వేగంగా ఢీకొంది. దీంతో కుడి చేయి నుజ్జునుజ్జవడంతో చికిత్స కోసం వరంగల్‌కు తరలించారు. మరోవైపు మరాటి నర్సయ్య సోదరుడి కుమారుడు మరాటి శ్రీకాంత్(23) యాదాద్రి భువనగిరి జిల్లా కొలనుపాక నుంచి ఆలేరుకు బైక్‌పై వస్తుండగా క్రూజర్ వాహనం ఢీకొనడంతో తలకు తీవ్రగాయాల య్యాయి. క్షతగాత్రుడిని చికిత్స కోసం హైదరాబాద్‌లోని దవాఖానకు తర లించారు. పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాజయ్యను కాంగ్రెస్‌లోకి రానివ్వం

- ఆయన అనుచరులనూ అడ్డుకుంటాం
- విలేకరుల సమావేశాల్లో కాంగ్రెస్ నాయకులు

రఘునాథపల్లి : మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

లింగాలఘనపురం/రఘునాథపల్లి/చిల్పూరు, ఫిబ్రవరి 5 : అవినీతి, అక్రమాలకు పాల్పడడంతోపాటు మహిళలపట్ల అసభ్యంగా ప్రవర్తించే స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యను కాంగ్రెస్ పార్టీలోకి రానివ్వమని ఆ పార్టీ నాయకులు స్పష్టం చేశారు. సోమవారం లింగాలఘనపురం, రఘునాథపల్లి, చిల్పూరు మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శాల్లో ఆ పార్టీ నాయకులు కీసర దిలీప్‌రెడ్డి, బూడిద సదానందం గౌడ్, మేకల నరేందర్, చిల్పూరు మండల ఇన్‌చార్జి తీగల మహేందర్, మండల అధ్యక్షుడు గడ్డమీది సురేశ్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే వరకు ఎదిగిన రాజయ్య అవకాశవాదంతో నాడు టీఆర్‌ఎస్‌లో చేరారన్నారు. ఆ పార్టీలో డిప్యూటీ సీఎంగా, ఎమ్మెల్యేగా పదవులు అనుభవించారని తెలిపారు. దళితబంధు పథకంలో పెద్ద ఎత్తున దళితుల నుంచి డబ్బులు వసూలు చేశారని వారు ఆరోపించారు. రాజయ్య అవినీతి పెరగడంతోనే ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో కడియం శ్రీహరికి బీఆర్‌ఎస్ అధిష్ఠానం టికెట్ ఇచ్చిందన్నారు. రాజయ్యకు రైతుబంధు సమితి చైర్మన్ పదవి ఇచ్చారని వారు గుర్తుచేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో రాజయ్య అవకాశవాద రాజకీయాలకు పాల్పడుతున్నారని వారు విమర్శించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంపీ టికెట్ కోసం మరో ఎత్తుగడ వేశారని ఎద్దేవా చేశారు. కార్యకర్తల అభీష్టం లేకుండా ఎంతటి వారినైనా పార్టీలో చేర్చుకోబోమని సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటనను వారు గుర్తు చేశారు. రాజయ్య, ఆయన అనుచరులను అడ్డుకుంటామన్నారు. ఈ సమావేశంలో ఆయా మండలాల నాయకులు గుగ్గిళ్ల నర్సయ్య,నీలం మోహన్, కొల్లూరి శివ, బుర్రెడ్డి శ్రీలత రెడ్డి, బెజ్జం అంజనేయులు, బోయిని శ్రీనివాస్, పడిదె రాజశేకర్, బిట్ల నాగబూషణం, రఘునాథపల్లి మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, నాయకులు తోటకూర రమేశ్, గుగులోత్ కొంరెల్లి, బానోతు భిక్షపతినాయక్, కావటి భాస్కర్, గొల్లూరి పృథ్వీ, కొలిపాక మల్లేశ్, లోనే రవీందర్, చంద్రారెడ్డి, చిల్పూరు మండల నాయకులు మామిడాల యాదవరెడ్డి, తౌంటి సునీల్, మంతెన లవన్‌కుమార్, ఎడ్లవెల్లి మల్లారెడ్డి, యశ్వంత్‌రెడ్డి, ఎన్నకూస కుమార్, భూక్యా రవి, ఎల్లయ్య పాల్గొన్నారు.

గాయపడిన వృద్ధురాలికి పోలీసుల చేయూత

బచ్చన్నపేట, ఫిబ్రవరి 5 : రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓ వృద్ధురాలిని పోలీసులు చేరదీసి చికిత్స కోసం దవాఖానకు తరలించారు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని మన్సాన్‌పల్లికి చెందిన గీస యాదలక్ష్మి బైక్‌పై సోమవారం బచ్చన్నపేటకు వస్తుండగా ఇటికాలపల్లి–నక్కవానిగూడెం మధ్యలో కింద పడిపోయింది. యాదలక్ష్మి గాయపడగా సాల్వాపూర్ నుంచి బచ్చన్నపేటకు వస్తున్న నర్మెట సీఐ సాయిరమణ, స్థానిక ఎస్సై సతీశ్ వెంటనే ఆమెను చేరదీసి దవాఖానకు తరలించారు. పోలీసుల చేయూతను స్థానికులు అభినందించారు.

గాయపడిన వృద్ధురాలిని చేరదీస్తున్న పోలీసులు

ప్రజా సమస్యలను పరిష్కరించాలి

- అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలి
- 'ప్రజావాణి'లో కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య
- తాగొచ్చిన లేబర్ ఆఫీసర్‌కు వార్నింగ్

జనగామ, ఫిబ్రవరి 5 (నమస్తే తెలంగాణ) : ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యమివ్వాలని, శాఖలవారీగా అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు పర్మర్ పింకేష్ కుమార్, రోహిత్‌సింగ్‌తో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. చిల్పూరుకు చెందిన మూల సంపత్ పంట నష్టపరిహారం కోరుతూ దరఖాస్తు చేసుకోగా, లింగాలఘనపురం మండలం వనపర్తికి చెందిన మేకల ప్రశాంత్ వారసత్వ భూమి రిజిస్ట్రేషన్ కోసం వినతిపత్రం సమర్పించాడు. కొడకండ్ల మండలం రామవరానికి చెందిన విజయ ఉపాధిహామీ పథకం ద్వారా పండ్ల మొక్కల పెంపకానికి డ్రిప్ మంజూరు చేయాలని దరఖాస్తు చేశారు. కొడకండ్ల మండలం మొండ్రాయి గిర్నితండాకు చెందిన సూరజ్ నాయక్ పట్టాదారు పాస్ పుస్తకంలో భూమి వివరాలు నమోదు చేయాలని వినతిపత్రం అందజేశారు. నవాబుపేటకు చెందిన రాధాబాయి దేవాదుల ఎత్తిపోతల పథకంలో నిర్మించిన రిజర్వాయర్‌తో ఇల్లు ముంపునకు గురవడంతో పరిహారం ఇప్పించాలని కోరారు. వివిధ సమస్యలపై 65 దరఖాస్తులు రాగా కలెక్టర్ వీటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జనగామ ఆర్డీవో మురళీకృష్ణ, డీఆర్డీవో మొగులప్ప, సీపీవో ఇస్మాయిల్, డీఈవో రాము, డీపీవో రంగాచారి, జిల్లా పౌరసరఫరాల అధికారిణి రోజారాణి, డీబ్ల్యూవో జయంతి, డీఏవో వినోద్‌కుమార్, కలెక్టరేట్ ఏవో రవీందర్ పాల్గొన్నారు.

మద్యం తాగి డ్యూటీకొచ్చిన లేబర్ ఆఫీసర్‌కు కలెక్టర్ వార్నింగ్

మద్యం తాగి డ్యూటీకి వచ్చిన లేబర్ ఆఫీసర్‌కు కలెక్టర్ వార్నింగ్ ఇచ్చారు. కలెక్టరేట్‌లో 'ప్రజావాణి'లో సీఐటీయూ నాయకులు జోగు ప్రకాశ్ కార్మికులకు అందుబాటులో ఉండని జిల్లా లేబర్ ఆఫీసర్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. వందలకొద్ది ఫైళ్లు పెండింగ్‌లో ఉన్నాయని, పైగా ఎప్పుడూ మద్యం తాగి ఉంటారని వివరించారు. స్పందించిన కలెక్టర్ లేబర్ ఆఫీసర్‌ను తక్షణమే వచ్చి కలువాలని ఆదేశించారు. హుటాహుటిన 'ప్రజావాణి'కి వచ్చారు. 'మద్యం తాగి వచ్చావా?' అంటూ కలెక్టర్ ప్రశ్నించగా అవును సార్ అని కార్మికశాఖ అధికారి అంగీకరించడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి ఇలా జరిగితే సస్పెండ్ చేస్తానని వార్నింగ్ ఇచ్చారు.

ఈవీఎంలను పరిశీలించిన కలెక్టర్

ఈవీఎంలను పరిశీలిస్తున్న కలెక్టర్ శివలింగయ్య

జనగామ, ఫిబ్రవరి 5 (నమస్తే తెలంగాణ) : త్వరలో లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ వెలువడనున్న నేపథ్యంలో కలెక్టరేట్ ప్రాంగణంలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ గోదామును సోమవారం కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య పరిశీలించారు. (ఈవీఎం)ల ఫస్ట్ లెవెల్ చెకింగ్‌ను రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షంలో పర్యవేక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ జనగామ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ గోదాములో భద్రపరిచిన ఈవీఎంలను ఓపెన్ చేసి ఈవీఎం గోదాముకు తరలించామన్నారు. ఫస్ట్ లెవెల్ చెకింగ్‌లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్టీవో రామ్మూర్తి, వివిధ పార్టీల నాయకులు రావెల రవి (బీఆర్‌ఎస్), ఉడుత రవి (కాంగ్రెస్), విజయభాస్కర్(బీజేపీ), జోగు ప్రకాశ్(సీపీఎం), కుమార్(బీఎస్పీ), కలెక్టరేట్ పరిపాలన అధికారి రవీందర్ పాల్గొన్నారు.

'పీఎం విశ్వకర్మ'కు దరఖాస్తుల ఆహ్వానం

పీఎం విశ్వకర్మ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సంబంధించి కామన్ సర్వీస్ సెంటర్లలో బ్యానర్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు. సోమవారం సమీక్షలో ఆయన మాట్లాడారు. ఈ పథకం కింద అర్హులకు గుర్తింపు కార్డు, ధృవీకరణపత్రం సహా రూ.15వేల టూల్ కిట్‌ను ప్రోత్సాహకంగా అందిస్తారన్నారు. వడ్డీ రాయితీ రుణ సదుపాయంతో వ్యాపార అవకాశాలు పెంపొందుతాయని చెప్పారు. అభ్యర్థులు రిజిస్ట్రేషన్ తేదీ నాటికి 18ఏళ్లు ఉండి, ఐదేళ్లలో స్వయం ఉపాధి/వ్యాపార అభివృద్ధి కోసం కేంద్రం లేదా రాష్ట్ర ప్రభుత్వ రుణాలు తీసుకోనివారు అర్హులన్నారు. ముద్ర, స్వనిధి పథకాల లబ్ధిదారులు రుణాలను చెల్లిస్తే విశ్వకర్మ పథకానికి అర్హులని కలెక్టర్ తెలిపారు. జిల్లా పరిశ్రమల అధికారి రమేశ్, డీపీవో రంగాచారి, సీపీవో ఇస్మాయిల్, డీఆర్డీవో మొగులప్ప పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధిపై దృష్టిసారించాలి

గ్రామాల అభివృద్ధికి బాధ్యతలు చేపట్టిన ప్రత్యేక అధికారులు కృషి చేయాలని కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య కోరారు. తాగునీరు, పారిశుధ్యం, పన్నులు వసూళ్లు చేయాలని సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు పింకేశ్‌కుమార్, రోహిత్‌సింగ్‌తో కలిసి ప్రత్యేక అధికారులతో ఆయన అవగాహన సదస్సు నిర్వహించారు. పంచాయతీరాజ్ చట్టంలోని ప్రతి అంశాన్ని అధికారులు తెలుసుకోవాలన్నారు. ఈ నెల 7 నుంచి 14 వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. డీపీవో రంగాచారి, ఆర్డీవోలు మురళీకృష్ణ, రామ్మూర్తి, డీఆర్డీవో మొగులప్ప పాల్గొన్నారు.

బాధిత రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలి


రిలే దీక్షలు చేస్తున్న యాసారపు కరుణాకర్, శివరాంగౌడ్

జనగామ, ఫిబ్రవరి 5 (నమస్తే తెలంగాణ): గత ఏడాది మార్చి, ఏప్రిల్‌లో కురిసిన వడగండ్ల వానకు జిల్లాలో పంటలు నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిహారం చెల్లించాలని స్వచ్ఛంద సంస్థ సేవా నాయకుడు యాసారపు కరుణాకర్, ఓయూ జేఏసీ నేత శివరాంగౌడ్ డిమాండ్ చేశారు. దీనిపై సోమవారం స్థానిక ఆర్టీసీ చౌరస్తాలో రైతులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్మెట, బచ్చన్నపేట, తరిగొప్పుల, జనగామ, కొడకండ్ల, దేవరుప్పుల, పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్, చిల్పూరు, లింగాలఘనపురం, జఫర్‌గఢ్ మండలాల్లో సుమారు 42 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎకరానికి రూ.10 వేల పరిహారం ప్రకటించి మొదటి విడత నిధులు విడుదల చేసిందన్నారు. ప్రజాపాలన అంటున్న సీఎం రేవంత్‌రెడ్డి పూర్తిస్థాయిలో రైతులకు పంట నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. దీక్షకు గువ్వల రవి, జెరిపోతుల కుమార్, ఇరుగు యకయ్య, నర్రా నవీన్, కొలిపాక శివరాజ్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్ల ఎలేందర్ రెడ్డి, ఎర్ర నరహరి, యాసారపు వెంకటేష్, చెండేటి నర్సెళ్లయ్య, సాంబరాజు జంపన్న, తాండ్ర వెంకటేశ్ పాల్గొన్నారు.